విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, నవంబర్ 2022

జగనన్న కాలనీలలో వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు అన్నారు. మంగళవారం ఉడుములపాడు దగ్గరలోని జగనన్న కాలనీలో ఆయన మాట్లా డుతూ ఇంటి నిర్మాణానికి పేదవారికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష 20 వేల రూపా యలు ఏమాత్రం సరిపోవటం లేదని అన్నారు. నిరుపేదలు నిర్మించుకునే ఇళ్లకు ప్రభుత్వం వెంటనే ఐదు లక్షల నుండి ఏడు లక్షలు వరకు పెంచాలని కోరారు. లేనిపక్షంలో పేదల తరఫున పోరాడుతామని హెచ్చరించారు. అలాగే జగనన్న కాలనీలో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి నీటి సదుపాయాలు కల్పించాలన్నారు. అధి కార పార్టీ ప్రభుత్వం వెంటనే టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. కౌన్సిలర్ సుంకయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఇనుము,సిమెంట్ రేట్లు పెరగడం తో రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ప్రకటించిన లక్ష ఇరవై వేల రూపా యలు ఇంటి నిర్మాణానికి ఏ మాత్రం సరిపోవడం లేదని తక్షణమే 7000 రూపాయలు ఇంటి నిర్మాణానికి పెంచాలని కోరారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో సీపీఐ తరపున పోరాటం చేసి లబ్ధిదారులకు అండగా పోరాడుతామని అన్నారు.సీపీఐ నాయకులు రాధాకృష్ణ, నారాయణ, అబ్బాస్, వరదరాజులు, ప్రభాకర్,పులిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణ సుందరీకరణలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళిక రూపొంది ంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆర్అండ్ బి, మున్సిపల్, జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి ఆటోనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, ఐటిసి సెంటర్, బొమ్మలసత్రం ఫ్లైఓవర్, రైతునగరం ఫ్లైఓవర్, నూనెపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి కాలినడకన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సాయిబాబానగర్ ఆర్చి నుండి కేసీ కెనాల్ కార్యాలయం, టెక్కే వ్యవసాయ మార్కెట్, చిన్నచెరువు కట్ట, బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూమ్, పశుసంవర్ధక శాఖ కార్యాలయం తదితర పలు ప్రాంతాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో కలియతిరిగి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. రోడ్డు కనెక్టివిటీ, డ్రైనేజీ, పార్కింగ్ ప్రదేశాలు, పార్కుల అభివృద్ధి, ట్రాఫిక్ సర్దుబాటు తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకుంటూ పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చిన్న చెర్వు దగ్గర వున్న ఏపీ టూరిజం రెస్టారెంట్ ను పరిశీలించి పట్టణ పట్టణ ప్రజలు ఆహ్లాదాన్ని ఆస్వాది ంచే రీతిలో అభివృద్ధి పనులు చేపట్టాలని మునిసిపల్, ఆర్అండ్ బి, టూరిజం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూమ్ ను పరిశీలించి సంబంధిత దస్త్రాన్ని సర్కులేట్ చేయాల్సిందిగా ఆర్డీవో శ్రీనివాసులును కలెక్టర్ ఆదేశిం చారు. ఆర్అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ రమణ మూర్తి, తదితర సిబ్బంది కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి రైతు డిపోను వెంటనే సిజ్ చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల అల్లూరు గ్రామంలో నకిలీ మందులు అమ్ముతున్న డబల్ రసీదులతో రైతులను మోసం చేస్తున్న శ్రీ మహాలక్ష్మి రైతు డిపోను తక్షణమే సీజ్ చేసి నష్టపోయిన కౌలు రైతు నాగేంద్ర గౌడ్‌ను ఆదుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు రమేష్‌బాబు అన్నారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారిని శ్రావణికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామం లో శ్రీ మహాలక్ష్మి రైతు డిపో యజమాని నకిలీ మందులు అమ్మడం వల్లనే కౌలు రైతు నాగేంద్ర 4ఎకరాల్లో తీవ్రంగా

నష్టపోయాడని వరిపొలం పెరిగి కంకులు కూడా రాని పరిస్థితుల్లో ఉన్నదని వారన్నారు. ఈ రైతు ప్రభుత్వం అందించే బీపీటీ రకం వరి విత్తనాలనే వేశాడని, చుట్టు పక్కల అన్ని పొలాలు బాగా పంట పండినప్పటికీ నాగేంద్ర గౌడ్ పొలము నకిలీ మందుల వల్ల వంట పండలేదని వారన్నారు. వాస్తవానికి శ్రీ మహాలక్ష్మి దుకాణం రెండు రసీదులతో రైతులను మోసం చేస్తున్నారని అధికారులకు ఒకటి రైతుకు ఒకటి రసీదు ఇస్తూ ధర వ్యత్యాసాలతో అమ్ముతున్నారన్నారు.రైతులు న్యాయం చేయాలని అడిగితే కొంతమంది బెదిరించడం తగదన్నారు. పేద రికంలో నీతి నిజాయితీ గా నాగేంద్ర గౌడ్ పంట పండిస్తున్నాడని అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికీ అల్లంపూర్ మండల వ్యవసాయ అధికారులు పంటను పరిశీలించడం జరిగిందని అందులో పంట పండలేదని చెప్పారన్నారు. కావున తక్షణమే నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని శ్రీమహాలక్ష్మి షాపును సీజ్ చేసి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని వారన్నారు. న్యాయం చేయకపోతే వ్యవసాయ కార్యాలయం ముందు రైతుతో కలిసి నిరాహార దీక్ష చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల పరిశీలన

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని మదనంతపురం, అబ్దుల్లాపురం గ్రామాలలో రైతులు సాగు చేసిన ఉద్యాన పంటలను కోవెలకుంట్ల ఉద్యాన శాఖ అధికారిని ధరణి మంగళవారం పరిశీలించారు. రెండు గ్రామాలలోరైతులు సాగు చేసిన అరటి,బత్తాయి, దానిమ్మ, టమేటా, పుచ్చకాయ పంటలను ఆమె క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీ లించారు.అధిక దిగబడి కోసం రైతులకు ఆమె పలు సూచనలు చేశారు. పుచ్చకాయ పంట ప్రారంభంలో మూల్చింగ్ పేపరు పరచడం వలన అధిక దిగు బడి సాధించవచ్చుని, తేమ శాతాన్ని నియంత్రిస్తుందని, గడ్డి మొక్కలు పెరగ కుండా చేస్తుందని తెలిపారు. పేపర్ కాంతిని ప్రతిబింబించడం ద్వారా తెగులు, కీటకాలను నియంత్రిస్తు పంటకు ఇది ఒక రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. ఉద్యాన శాఖ పంట సాగుకు హెక్టారుకు రు16 వేల సబ్సిడీని అందిస్తున్నదని రైతులందరూ సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు. వీరి వెంట వీ హెచ్ ఏలు శ్రీధర్,సందీప్ రైతులు తదితరులు ఉన్నారు.

రోడ్డును కప్పేసిన ముళ్లకంపలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని బ్రాహ్మణపల్లె నుంచి ఆవులపల్లె వెళ్లే రహదారి ముళ్ల కంపలతో మూసుకుపోయింది . రహదారికి ఇరువైపులా ముళ్ల కంపలు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రివేళ లో ఆదమరిస్తే వాహనదారులు ప్రమాదాలకు గురి కావాల్సిందే. అధికారులు స్పందించి ప్రమాదా లు జరుగకముందే ముళ్ల కంపలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

డిసెంబర్ 7వరకు ఓటరు నమోదుకు తుది గడువు

విశాలాంధ్ర - శిరివెళ్ళ : గ్రాడ్యుయేట్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను డిసెం బర్ నెల 7వ తేదీ వరకు ఓటరు నమోదుకు తుది గడువు ప్రభుత్వం విధించి నట్లు తాసిల్దార్ షేక్ మొహిద్దిన్ పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 1,213 మంది కి ఓటు హక్కు కల్పించినట్లు, 180 మంది గ్రాడియేటర్లు, 53 మంది టీచర్లు, నూతనంగా ఓటు హక్కు కల్పించామన్నారు.అర్హులైన వారి నుండి ఓటరు నమోదు పత్రాలు స్వీకరించేందుకు మరో అవకాశం కల్పించామన్నారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తాహల్దార్ సూచించారు.

పోగొట్టుకున్న నగదు, సెల్ ఫోన్ అప్పగింత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో విజిలెన్స్ సిబ్బంది మంగళవారం ఉదయం లక్ష్మీ అనే ప్రయాణికురాలు పోగొట్టుకున్న నగదు, సెల్ ఫోన్ మొత్తం రూ.50వేల విలువైన నగదు రెండు సెల్ఫోన్లను రికవరీ చేసి ఆమెకు అందజే శారు. విజయవాడ..ఆళ్లగడ్డ బస్సులో నరసరావుపేటలో రాత్రి బస్సు ఎక్కిన లక్ష్మీ దంపతులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం వెళ్లేందుకు ఆళ్లగడ్డకు వచ్చా రు. ఆళ్లగడ్డ నుండి అహోబిలం వెళ్లేందుకు తిరిగి బస్టాండ్‌కు చేరుకున్న దంప తులకు తమ వస్తువులు లేకపోవడం గమనించి వెంటనే ఆర్టీసీ డిపో విజిలెన్స్ కానిస్టేబుల్ ఉపేంద్ర దృష్టికి వస్తువులు మాయమైన విషయాన్ని తెలపడంతో వెంటనే స్పందించిన డిపో విజిలెన్స్ కానిస్టేబుల్ ఉపేంద్ర సదరు విజయవాడ బస్సులో తనిఖీ నిర్వహించి అందులో ప్రయాణికుల పర్సు,రెండు సెల్ ఫోన్లు అక్కడే ఉండటంతో వాటిని తీసుకుని తిరిగి ప్రయాణికులను పిలిపించి వారి వస్తువులను వారికి అందజేశారు.లక్ష్మీ దంపతులు ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్ ఉపేంద్ర మాట్లాడుతూ ఎవరైనా ప్రయాణికులు తమ వస్తువులను బస్సులో మరిచిపోయి దిగిపోతే వెంటనే ఆర్టీసీ డిపోలో ఉన్నటువంటి విజిలెన్స్ సిబ్బందికి తెలిపితే తగిన సమయంలో వాటిని రికవరీ చేయడం జరుగుతుందన్నారు.

డెంగ్యూ జ్వరంతో బాలుడు తీవ్ర అస్వస్థత

విశాలాంధ్ర - రుద్రవరం : విష జ్వరంతో బాలుడు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన నాగిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం బాలుని తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి కుమారుడు వెంకట మధు లిఖిత్ రెడ్డి నంద్యాలలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు అన్నారు. ఈనెల 23న బాలుడు పాఠశాలలో ఉండగా అనారోగ్యానికి గురికావడంతో పాఠశాల సిబ్బంది కుటుం బీకులకు చెప్పకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ఆరోగ్యం పూర్తిగా విషమించడం తో మీ పిల్లవానికి తట్టు రావడం జరిగిందని చెప్పారన్నారు. అప్పటికే పిల్లవానికి నోటిలో నుంచి రక్తం వస్తుందన్నారు. వెంటనే నంద్యాలలోని ప్రైవేటు వైద్యశాల లో చేర్పించగా అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు లోని ప్రైవేటు వైద్యశాలకు తరలించామన్నారు. అక్కడ పూర్తిగా రక్తకణాలు పడిపోవడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరా బాదుకు తీసుకొని వచ్చామని వారం రోజులుగా బాలుడు డెంగ్యూ జ్వరంతో పోరాడుతూనే ఉన్నాడని బాలుని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : పట్టణంలో రూ.13 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో చేపడుతున్నా మని మంగళవారం జరిగిన కౌన్సిలర్స్ సమావేశంలో తెలియజేశారు. నగర పంచా యతీ చైర్మన్ సీ.హెచ్.చలం రెడ్డి మాట్లాడుతూ పట్టణం లోని 20 వార్డులలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నా మని,కొద్ది రోజుల్లోనే ఇంటింటికి రక్షిత మంచినీటి కుళాయి,సి.సి.రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ లో మార్పులు,అత్యాధునిక స్థాయిలో కరెంటు స్తంభాలు, వీధి లైట్లు,అయ్యల చెరువు నుండి కస్తూరి భా స్కూల్ వరకు నాలుగు లైన్ల రహదారి, సుందరీ కరణ పనులతో అభివృద్ధిని పరిగెత్తిస్తున్నామని ఆయన అన్నారు. వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు,కౌన్సిలర్స్ చింతా నాగిరెడ్డి,మధు కుమార్,డి ఉసేన్ బి,మహేశ్వరి, సాయి, పోలూరు ఆది లక్ష్మీ, రామాంజనేయులు,గోపాల్, పాల్గొన్నారు.

5వతరగతి విద్యార్థిని కిడ్నాప్ కలకలం.... గంటలో చేధించిన పోలీసులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బందర్లపల్లి ప్రాథమిక పాఠశాల యందు ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కిడ్నాప్ ఘటన మంగళవారం మండలంలో కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే కోయిల కుంట్ల సిఐ డివి. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్ రెడ్డి, పోలీసులు రంగంలోకి దిగి కిడ్నాప్ వ్యవహారాన్ని గంటలోనే చేధించారు. కిడ్నాప్ పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని బాలికను సురక్షితంగా కాపాడారు. కోయిలకుంట్ల సీఐ నారాయణ రెడ్డి వివరాల మేరకు గ్రామంలోని ప్రాథమికపాఠశాల వద్దకు మోటార్ సైకిల్‌పై ఇద్దరు వచ్చి అందులో మాస్కు ధరించిన ఒక వ్యక్తి ఐదో తరగతి చదువుతున్న ఉషా వద్దకు వెళ్లి మీ అవ్వ కింద పడింది అని చెప్పి స్కూల్ నుండి బయటకు తీసుకు వచ్చాడు. అది గమనించిన ఉపాధ్యాయుడు బయటికి వచ్చి వివరాలు అడిగే లోగా ఆ వ్యక్తి,ఆ వ్యక్తితో పాటు వచ్చిన బుర్కా ధరించిన మహిళ ఇద్దరు కలిసి విద్యార్థిని ఉషాను తాము తెచ్చుకున్న మోటార్ సైకిల్ మధ్యలో కూర్చోబెట్టు కుని వేగంగా వెళ్ళిపోయారు. ఉపాధ్యాయుడు కేకలు వేసి గ్రామస్తులకు, కోయిలకుంట్ల సీఐ, కొలిమిగుండ్ల ఎస్ఐలకు సమాచారం అందించడం తో వెంటనే వారి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి మోటార్ సైకిల్ వెళ్లిన వైపు కిడ్నాపర్ల కోసం గాలించారు. పోలీస్ గాలింపునకు భయపడిన కిడ్నాపర్లు ఉషాను తాడి

పత్రిలోని ఓ ఇంట్లో వదిలి పరార య్యారు. పోలీసులు ఉషాను క్షేమంగా రక్షించి, కిడ్నాప్ పాల్పడిన మాల మేరీ, షేక్ అబ్దులను అదుపులోకి తీసుకు న్నారు. మేరీ భర్త విద్యార్థిని తల్లితో చనువుగా ఉంటూ తనను పట్టించు కోవడం లేదని మనసులో పెట్టుకొని మేరీ కిడ్నాప్‌కు పాల్పడినట్టు సిఐ తెలిపారు. పాప తల్లి శివకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పోలీసులు సకాలంలో స్పందించి కిడ్నాపర్ల భారి నుండి ఉషాను రక్షించడంతో గ్రామస్తులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పశు వైద్య సేవలను ఉపయోగించుకోండి

విశాలాంధ్ర - అవుకు : గ్రామీణ ప్రాంతాల పాడి రైతులు పశు వైద్య సేవలను

వినియోగించుకోవాలి అని మండల పశు వైద్యాధి కారిని డాక్టర్ భారతీదేవి అన్నా రు.మండలంలోని మారేమడుగుల గ్రామంలో మంగళవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశు వైద్య అధికారిని డాక్టర్ భారతి దేవి ఆధ్వర్యంలో పశువులకు చికిత్సలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామ రైతులతో మాట్లాడుతూ పాడి పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి పశువులకు తగి నంత చికిత్సలు చేయించి సంతానోత్పత్తి పెంపొందించేలా పశు వైద్య అధికారులు తెలిపే సూచన లను పాటించాలని తెలిపారు. ప్రభుత్వము పశువులకు ప్రత్యేకంగా సంచార వైద్య వాహనాన్ని కూడా ప్రవేశపెట్టిందని ఏదైనా పశువులకు అపాయం ఏర్పడితే వెంటనే 1962కు కాల్ చేసి వివరాలను తెలపాలని సూచించారు. అనం తరం రైతులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రైతులు రవి ప్రకాష్ రెడ్డి, కంబగిరి స్వామి,రంగస్వామి, మహిళా రైతులు,1962 సంచార సేవ డాక్టర్ తస్లీమా నజీరున్ రైతులు రవి ప్రకాశ్ రెడ్డి, రంగస్వామి, కంబగిరి స్వామీలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన చైర్మన్

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక జై కిసాన్ పార్క్ నందు మంగళవారం అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కాలేజ్, బసిరెడ్డి డిగ్రీ కాలేజీ యాజమాన్యం శ్రీకాంత్, సూది రెడ్డి రమేష్ రెడ్డి విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించడంతో సుమారు 120 మంది విద్యార్థులు రక్తదానం చేశారన్నారు. అదేవిధంగా బోరెల్లి సుధాకర్ ఆధ్వర్యంలో 40మందికి పైగా మొత్తం 200మంది స్వచ్ఛంద ంగా రక్తదానం చేయడం చాలా అభినందనీయమ న్నారు. ప్రతి మనిషి మూడు నెలలకు ఒకసారి, సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తదానం చేసిన వారికి అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ తాలూకా అధ్యక్షులు అబూబక్కర్, వైద్యులు డాక్టర్ రాయుడు, ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు సుభాన్, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు లాలూ ప్రసాద్, చిన్న రాజు, వైసిపి నాయకులు ఉస్మాన్ బేగ్, ఆర్టి శీను, మార్కెట్ రాజు, జువాజీ సుంకన్న గౌడ్ సేవాసమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టాలి

విశాలాంధ్ర - మిడుతూరు : నియోజవర్గంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్య ధోరిణి విడనాడి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి కుంగిన అలగనూరు రిజర్వాయర్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని, అలసత్వం వహిస్తే ఉద్య మం ఉధృతం చేస్తామని దశరథరామిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని కుంగిన అలగనూరు రిజర్వాయర్‌ను రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రైతు ప్రతినిధుల బృందం కుంగిన అలగనూరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లా డుతూ శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి ముప్పై ఏళ్లైనా (అక్టోబర్ 1,1953) శ్రీబాగ్ ఒడంబడిక అమలు దిశగా కార్యాచరణ జరగని నేపథ్యంలో 1984లో కరువు బండ ఉద్యమం రాయలసీమలో జరిగిందని గుర్తుచేశారు. ఆ ఉద్యమ ఫలితంలో భాగంగా కెసి కెనాల్ స్థిరీకరణకు అలగ నూరు రిజర్వాయర్‌కు అనుమతులు లభించాయని, అలగనూరు ప్రాజెక్టు నిర్మాణం 1985 మొదలై,2005లో ప్రారంభించడం జరిగిందని ఈప్రాజెక్టు నిర్మాణానికి ఇరవై ఏళ్ళు పట్టిందని అన్నారు. రిజర్వాయర్ ప్రారంభించిన పుష్కర కాలంలో/ 12 ఏళ్ళలో (2017) కుంగడం మొదలైందనికుంగడం మొదలైన 5 ఏళ్ళకు రిజర్వాయర్‌లో చుక్క నీటిని నిలపడానికి ఆస్కారం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటి వరకు కూడా కుంగిన నిర్మాణం పనులు చేపట్టకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ కె.సి.కెనాల్, కుందూ నది పరివాహక గ్రామాలకు త్రాగు, సాగునీరు లేకుండా చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కుంగిన అలగనూరు రిజర్వా యర్ నిర్మాణం పనులు ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం బాధాకరమని అన్నారు.శ్రీబాగ్ ఒడంబడిక జరిగిన 94 ఏళ్లైన తరువాత, రాయలసీమ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర విభజన చట్టం -

2014 జరిగిన 8ఏళ్ళతరువాత కూడా కృష్ణా జలాలు సముద్రం పాలవుతున్నా యని రాయలసీమ రైతులు కరువు బాధితులుగానిలుస్తున్నారని దశరథ రామిరెడ్డి అన్నారు. అలగునూరు రిజర్వాయర్ మట్టి ట్టలు పాడుపడిన కోట గోడాల్లా, రిజర్వయర్ లోపల పంట భూములుగా,ఆవుల,గొర్రెల మందల ఆవాశంగా రిజర్వాయర్ మారిన చలనం లేకపోవడం పాలకుల బాధ్యతారా హిత్యాన్ని తెలియ చేస్తుందని విమర్శించారు. అలగునూరు రిజర్వాయర్ డి ఈ మోహన రావు ఆధ్వర్యంలో ఇంజనీర్లు కట్ట కుంగడానికి గల కారణాలు తదుపరి తాత్కాలిక పనులు శాశ్వత పనులను చేపట్టేందుకు తీసుకుంటున్న చర్యలను రైతుల బృందానికి వివరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రా రెడ్డి, యాగంటి బసవేశ్వర రైతు సంఘం ముఖ్య కార్యదర్శి,కొండారెడ్డి, కుందూ పరిరక్షణ సమితి నాయకులు ఏరువ రామిరెడ్డి, గడివేముల మండల రైతు సంఘం నాయకులు దేశం సంజీవరెడ్డి, పసుర్ల ఈశ్వరరెడ్డి, అంబటి శివారెడ్డి, భూపాల్ రెడ్డి, గడివేముల ఎంపీటీసీ వంగాల మహేశ్వరరెడ్డి, నంద్యాల రైతు సంఘం నాయకులు మాజీ సర్పంచ్ జూపల్లి గోపాల్ రెడ్డి కొమ్మా శ్రీహరి, రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

అటవీ గిరిజన ఉత్పత్తులను వినియోగించుకోండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూర్ మండలం పరిధిలో నాగలూటీ రేంజి బైర్లుటి గ్రామంలో జంగిల్ సఫారీ ఆవరణంలో ఏర్పాటు చేసినగిరిజనులు సేకరిం చిన అటవీ ఉత్పత్తులను ఆత్మకూర్ మండల చుట్టు పక్కల గ్రామాల వారు వినియోగించుకోవాలి అని నాగలూటీ రేంజర్ దొరస్వామి అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అడవిలోని దొరికే తేనె మరియు ఔషధాలు సబ్బులు,నన్నారి,త్రిఫల చూర్ణం,ఆలోవేర సబ్బు,జాస్మిన్ సబ్బులు దొరుకుతాయన్నారు. టీ గ్లాస్ టీ షర్ట్ పైన పులి బొమ్మ వివిధ చిత్రాలతో డిజైన వేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు సరసమైన ధరలకు అమ్మడం జరుగుతుందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

"ఇదేం ఖర్మ" ఉద్యమంతో రాష్ట్రానికి ఊపిరి పోద్దాం

విశాలాంధ్ర - నంద్యాల : "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" ఉద్యమంతో రాష్ట్రానికి ఊపిరి పొద్దామని మాజీ మంత్రి ఫరూఖ్, మాజీ ఎమ్మెల్యే భూమా టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిడిపి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని హృదయ ఇన్ కన్వెన్షన్ హాల్ నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ వార్డు ఇంచార్జ్ ల సమావేశం భూమా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఫరూఖ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధిష్ఠానం ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తేదీ నుండి "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" అను నినాదంతో ప్రజల్లోకి వెళ్లబో తున్నామని,ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఇదేమి కర్మ కార్యక్రమం జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్తల తమ వంతు కృషిచేయాలని వారు కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.

అనర్హులను తొలిగించండి

విశాలాంధ్ర - వెలుగోడు : ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎన్ రోల్ చేసు కున్న ఓటర్ల జాబి తాలో దొంగ ఓటర్లను జాబితా నుండి తొలగించాలని ఉపా ధ్యా య సంఘాలు కోరారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అంద జేశారు.పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎన్‌రోల్ చేసుకున్న వాటిలో నిబంధనలకు విరుద్ధం గా ఓటర్లుగా నమోదు చేసుకు న్నారని, వారిని జాబితా నుండి వెంటనే తొలిగించాలని కోరారు.కొందరు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకుని వేరిఫికేషన్ చేసుకున్నప్పటికి వారివి జాబితా లో లేవని, వాటిని జాబితాలోకి వచ్చేలా చూడాలని కోరారు. లేకపోతే ఈ అంశాన్ని సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకుని పోతామని పేర్కొన్నారు. సదరు కార్యాలయ సిబ్బంది సానుకూలంగా స్పందించారని తెలి పారు. ఉపా ధ్యాయ సంఘాలనాయకులులింగన్న, నాగ స్వామినాయక్, గోపాల్కృష్ణ,రమణారెడ్డి,సుబ్బరాయుడు,కొండయ్యపాల్గొన్నారు

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఫైర్‌మాన్ ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆళ్లగడ్డ అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్ మాన్ గా పనిచేస్తున్న లోకేశ్వర్ రెడ్డి ఎంపిక అయ్యా డు. నంద్యాలలోని ఇండోర్ స్టేడియంలో అగ్నిమాపకదళ సిబ్బందికి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. ఇందు లో ఆళ్లగడ్డ అగ్నిమాపక శాఖ కార్యాలయం లో ఫైర్ మాన్ గా పనిచేస్తున్న లోకేశ్వర్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచి విజయవాడలో జరగ నున్న రాష్ట్రస్థాయి పోటీలకు తమ శాఖ నుండి ఎంపికైనట్టు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వీరారెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారు లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లకు పిలుపు లేదా ?

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి గడప గడప కార్యక్ర మంలో పర్యటించే సమయం లో ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్ల కు పిలుపు లేదా అని కౌన్సిల్ సమావేశంలో 1వ వార్డు టిడిపి కౌన్సిలర్ విచ్చుకె నాగార్జున నిలదీశారు. ముని స్పల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్మన్ మాబునిసా అధ్యక్షతన జరిగింది. మున్సి పల్ కౌన్సిల్ హాలులో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొన సాగింది.వార్డుల సమస్యలపై ప్రశ్నించాల్సిన కౌన్సిల్లో పరస్పరం కౌన్సిలర్లు గొడవపడడం ప్రతి కౌన్సిల్లో మామూలయింది. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తమ పార్టీల గొప్పలు చెప్పుకోవడంలోనే కౌన్సిల్ ముగిసింది. అధికార పార్టీకి సంబంధించిన పలువురు కౌన్సిలర్లు తమ వార్డులో అభి వృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యే శిల్పా రవి, చైర్మన్ కు ధన్యవా దాలు తెలియ జేశారు. 12వవార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ తమ వార్డులో సచివాలయంలో వాలంటీర్లు లేరని, అడ్మిన్లు లేరని తమ వార్డులో వసూల్ రాజా అనేక నూతన ఇంటి నిర్మాణాలకు అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ దృష్టి పెట్టాలని, తన వార్డులో ఇతరుల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పట్టణ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రరెడ్డి,శిల్పా సతీమణి నాగినిరెడ్డి, వైస్ చైర్మన్లు గంగి శెట్టి శ్రీధర్, పాంషా వలి,పలువురుకౌన్సిలర్లు,కోఆప్షన్‌సభ్యులు,మున్సిపల్‌అధికారులుపాల్గొన్నారు.

ప్రజల క్షేమమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నర్సిపల్లి, సుద్దమల్ల గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.మూడున్నర సంవత్సరాల కాలం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. క్యాలెండర్‌లో పొందుపరిచిన ప్రకారం సంక్షేమ పథకాలను 95శాతం ప్రజలకు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మండల వైసీపీ కన్వీనర్ బుడ్డ చంద్రమోహన్ రెడ్డి, నర్సి పల్లె, సుద్దమల్ల గ్రామాల సర్పంచులు పల్లె గురుప్రసాద్ రెడ్డి, రామ మద్దిలేట ంట్టి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జల కృష్ణారెడ్డి, మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ముసాని శివానందరెడ్డి, అన్ని శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాసవి జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని వాసవి జూనియర్ కళాశాలను ఉమ్మడి జిల్లాల ఆర్ఐఓ గురవయ్య శెట్టి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అమ్మవడి అందు తుందా లేదా అని అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 22 ప్రభుత్వ కళాశాలలు, కర్నూలు జిల్లాలో 23 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయన్నారు . ఉమ్మడి జిల్లాలో 257 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయన్నారు. అర్హులైన విద్యా ర్థులం దరికీ ప్రభుత్వం అమ్మవొడి అందిస్తుందని వివరించారు. కరెస్పాం డెంట్ ఆర్ఎస్ రమణ, ప్రిన్స్‌పల్ శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలిని ఏపి టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. మాధవ స్వామి పేర్కొన్నారు. బన గానపల్లె ఏపీ టిఎఫ్ కార్యాల యంలో మాట్లాడుతూ ఉద్యో గ ఉపాధ్యాయులకు గత మూడు సంవత్సరాల నుంచి రావలసిన డిఏ బకాయలు మరియు గత సంవత్సరం నుండి రావలసిన సంపాదిత సెలవుల, పిఆర్సి , భవిష్యనిధి, కరువు భత్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ డి.నాగరాజు, వెంకట కృష్ణుడు,సుంకన్న, మధుసూదన్ రావు,రమేష్, దస్తగిరి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న ఇంటి నిర్మాణ వ్యయం 5లక్షలకు పెంచాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : జగనన్న కాలనీలలో నిర్మించే ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయాన్ని 1,80,000 నుండి 5లక్షలకు పెంచి ఇవ్వాలని,టిడ్కో గృహలబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను స్వాధీన పరచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్ది లేటిశెట్టి, మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసరావు డిమాండ్ చేశారు. మంగళ వారం దేవనకొండలో సీపీఐ పట్టణ కార్యదర్శి నెట్టికల్ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలను సందర్శించి కాలనీలలో జరుగుతున్న పనులను,సమస్యలను లబ్ధిదారులను అడిగి తెలుసు కోవడం జరిగింది. వారు మాట్లాడుతూ.. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి జగనన్న కాలనీల పేరుతో ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందన్న హామీని తుంగలో తొక్కి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి 1,80,000ఇవ్వాలని నిర్ణయించిందని. అది ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోదని అన్నారు.పట్టణాలకు, పని ప్రాంతాలకు సుదూరంగా కొండలు, గుట్టలు, చెరువులు, ముంపు ప్రాంతాలలో పేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించడంతో ఆయా ప్రాంతాలలో ఇల్లు నిర్మించుకునేందుకు లబ్ధి దారులు చాలాఇబ్బందులకుగురవుతున్నారన్నారు. ఒక కుటుంబం నివాస ముండేందుకు నివాసయోగ్యం కాని విధంగా కేవలం సెంటు స్థలం కేటాయించారన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు ఇప్పటివరకు కల్పించలేదన్నారు. తక్షణమే టిడ్కో గృహ సముదాయాలకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 5వ తేదిన అర్జీలు మండలంలోని తహశీల్దార్ లకు సమర్పించాలని వారు పిలుపునిచ్చారు.పట్టణసహాయ కార్యదర్శులు,రాజశేఖర్,కృష్ణప్రజాసంఘాల నాయకులు వెంకటే శ్వర్లు,ప్రసాద్, సుల్తాన్,మధుబాబు,రామాంజనేయులు,నరేష్,కోదండ,బేల్దార్‌రామంజి,రంగస్వామి, రాజన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - ఆలూరు : రైతు చల్లగా ఉంటేనే రాజ్యం సుభిక్షంగా ఉంటుం దని

నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణంలో వైయస్సార్ యంత్ర సేవా పథకం కింద మనేకుర్తి గ్రామానికి చెందిన మల్లికార్జునకు రాజన్న గ్రూపు మీద మంజూరైన ట్రాక్టర్లను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బావించి దివంగత ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయనికి పెద్దపీట వేశారని, ఆయన బాటలోనే తనయుడు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో రైతన్నలకు పెద్దపీట వేస్తున్నారని మంత్రి తెలిపారు. వైయస్సార్ యంత్రసేవా పథకం కింద ప్రతి గ్రామంలో ఐదుగురు రైతు మిత్ర గ్రూపులకు రూ.15 లక్షల విలువ చేసే ట్రాక్టర్‌ను రైతు వాటా10శాతం, 40శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకు రుణం ఆధారంగా రైతు గ్రూపులకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, గౌడ్, బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : డిసెంబర్ 16 నుంచి 20వరకు కేరళ రాష్ట్రంలోని ఆల్ పూజలో జరుగు ఏఐటీయూసీ జాతీయ మహా సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్. మునెప్ప పిలుపు నిచ్చారు. మంగళవారం కర్నూల్‌లోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప నగర కార్యదర్శి చంద్రశేఖర్ నగర్ ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు ఆటో యూనియన్ జిల్లా నాయకులు ఏ. ఈశ్వర్ కృష్ణారెడ్డి, రాము, ఈశ్వర్‌రెడ్డిలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొ రేటర్ కొమ్ముగాస్తు దేశ సంపద అయినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాడని అలాగే 44 కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లుగా మార్చి కార్మిక హక్కుల కాలరాస్తు న్నారు అని దేశంలో లక్షలాది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడంలో బిజెపి విఫలం చెందినని వారు విమర్శించారు. జాతీయ ఆదాయంలో నూటికి 60 శాతం సంపద సృష్టిస్తున్నటువంటి అసంఘటితరంగా కార్మికు లకు సంక్షేమ భద్రత చట్టం అమలు చేయడంలోనూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్నటువంటి స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంలోనూ బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందుకే దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కొరకు బిజెపి అనుసరిస్తున్నటువంటి ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా కేరళలో జరుగు జాతీయ మహాసభల్లో సుదీర్ఘమైన చర్చలు జరిపి భారత కార్మిక వర్గ హక్కుల రక్షణ కోసం భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి ఉద్యోగులు కార్మికులు కష్టజీవులు ఏఐటీయూసీ జాతీయ మహాసభలకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ పంట నమోదు రసీదులను రైతులకు అందజేయాలి

విశాలాంధ్ర - సి బెళగల్ : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన

పంటలకు ఈ క్రాప్ నమోదు రసీదులను వేగవంతంగా రైతులకు అందజేయాలని రైతు భరోసా కేంద్రాల ఇన్చార్జిలను మండల వ్యవ సాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని ఈర్లదిన్నె, కొత్తకోట గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఆయన సందర్శించి రైతు భరోసా కేంద్రాల్లోని రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాల ఇన్చార్జీలతో ఆయన మాట్లాడుతూ 2020,23 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసినఈ పంట నమోదు రసీదులను ఆలస్యం చేయకుండా రైతులకు అంద చేయవలసిందిగా ఆర్బికే సిబ్బందిని ఆయన ఆదేశించి అలాగే రైతులు కూడా తమ యొక్క ఆధార్ కార్డులను తీసుకొని రైతు భరోసా కేంద్రాల ఇన్చార్జీలను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాఘవేంద్ర, సుంకన్న, సోమన్న తదితర రైతులు మరియు వ్యవసాయ సిబ్బంది చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, షరీఫ్,పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-మద్దికెర : మండల పరిధిలోని పెరవల్లి గ్రామంలో వెలసిన

శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నందు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం దేవాలయ ప్రాంగణం నందు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాశ్వతహుండి లెక్కించగా రూ.12,86,893 వచ్చింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవేంద్ర, సేవాసమితి, గ్రామప్రజలు భక్తాదులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా

చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి సహకారంతో పెద్దకడబూరు గ్రామానికి చెందిన బాపురం చంద్రశేఖర్ రెడ్డికి రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం దక్కింది.వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన చంద్రశేఖర్ రెడ్డికి వైసీపీ మండ ల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి నాయకులు తిక్కన్న, ముక్కరన్న, అర్లప్ప, బ్రహ్మయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఉద్యోగులను కించపరిచే మంత్రి బొత్స వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉద్యోగ సంఘా లు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం, వాటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసుకు న్నారు. తప్ప ఎవరి కాళ్ళ చేతులు పట్టుకొని సాధించుకోవడానికి కాదని,ఉద్యోగ సంఘాలపై మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన అనుచిత, అవమానకరమైన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకో వాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డిమాండ్ చేశారు. మంగళ వారం సలాంఖాన్ ఎస్టీయూ భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.జనార్దన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారం లో రాగానే సీపీఎస్ ను వారం లోనే రద్దు చేస్తామన్నారు..మూడు న్నర సంవత్సరాలు కావస్తున్న చెయ్యలేదన్నారు.డీఏ సకాలంలోఇస్తామన్నారు...సకాలంలో ఇవ్వకపోగ 151 నెలల డీఏ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. పీఆర్‌సీ ఉద్యమం జరిగేటప్పుడు 34వేల ఉపాధ్యాయుల పదోన్నతుల వెల్లువా అన్నారు ఏక్కడ అని ప్రశ్నించారు. ఆ 34వేల పదోన్న తులు ఎవరికిచ్చారు చెప్పాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పెన్షనర్లు వారి న్యాయమైన హక్కుల డిమాండ్ల కోసం ఆందోళనకు అనుమతులు కోరి నోటిసులను ఇస్తే..! వారిని ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం, వారి ఇంటి వద్దే పోలీసులను కాపాల పెట్టడం, విద్యార్థుల ముందే పాఠ శాలలలో ఉపాధ్యాయులకు నోటీసులు,విచారణ చేయ డం..గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లపైన చెయ్యని చర్యలు చేపట్టలేదన్నారు. ఉద్యోగుల, ఉపాధ్యా య, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించకపోగ "ఉద్యోగుల జీతాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని కోట్లు ఖర్చు అవుతున్నదనడం దారుణమన్నారు. నాయ కులకు కాళ్ల బేరానికి రావాలని అవ మానకరంగా రాష్ట్ర సీనియర్ మంత్రులు అవహేళన చేస్తున్నారు. మహాత్మా గాంధీ కూడా స్వాతంత్ర్యం బ్రిటిష్ వారి కాళ్లు పట్టుకొని సాధించి పెట్టారా...?అని ప్రశ్నించారు. ఇలాంటి అనుచిత, అవమాన, అవహేళనకరమైన మాటలు రాష్ట్రం లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్‌లను అవమానించడమేనని..ఇలాంటి వ్యాఖ్యలు బేషరతుగా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శ్రీధర్,షణ్ముర్తి, వెంకట్రాముడు, షఫీ,రమేష్ అనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర - వెల్దుర్తి : పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి కేఈ శ్యాం బాబు గారి ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే గోడపత్రిక మంగళవారం వెల్దుర్తి టీడీపీ మండల అధ్యక్షులు టి. బల రాంగౌడ్ అధ్యక్షతన విడుదల చేశారు. స్థానిక తెదేపా కార్యాలయం నందు మంగళవారం విడుదల చేయడం జరిగింది. ఈ గోడ పత్రిక కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బిజయ్య, జిల్లా బిసి నాయకులు రామచంద్ర నాయుడు, ఎస్సీ సెల్ఎర్రబజారు, క్లస్టర్ ఇంచార్జ్ చిన్న గోపాల్ గౌడ్, మల్లెపల్లె శేఖర్ గౌడ్, సర్ప రాజపురం కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు గుండ్రాతి సుధాకర్ గౌడ్ మెకానిక్ నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, ఎంపీపీ అనిత యాదవ్ అన్నారు. మంగళవారం మద్దికేర లోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు అధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మండలంలో సత్వర పరిష్కరించాల్సిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు,ఇన్చార్జి తాసిల్దార్ నాగరాజు,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నట్టేట ముంచిన నకిలీ సీడ్

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వరుస కరువు కాటకాలతో పాటు నకిలీ సీడ్ రైతులను ఈ ఖరీఫ్ సీజన్లో నట్టేట ముంచింది. పట్టణంలో మోహన్ ట్రేడర్స్ దుకా ణం ముందు నందవరం మండలానికి చెందిన ఈరన్న, నరసింహులు, పాండు, సుంకప్ప,గద్దం శాంతి,రాజోలి మల్లేష్‌లతో పాటు మరికొందరు రైతులు దుకాణం ముందు ఆందోళన చేపట్టి యజమానితో వాగ్వాదానికి దిగారు. మోహన్ ట్రేడర్స్‌లో ఆదిత్య,కేసరి తక్కువ పెట్టుబడులతో,అధిక దిగుబడులు పొందవచ్చు అంటూ రైతులను ఊరించే విధంగా ప్రకటనలు,కరపత్రాలతో రైతులను నమ్మించి నకిలీ సీడ్ అమ్మకాలు జరిపి రైతులను మోసా నికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి నకిలీ సీడ్ కంపెనీలపై వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ప్రశ్నించారు.రైతు బాగుపడడం వారికి ఇష్టం లేదా.. మామూలు మత్తులో వ్యవసాయ రంగాన్నే అబాసిపాలు చేస్తున్నారంటే వారి కర్మ తీసుకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో ప్యాకెట్ పై రూ.,780 వెచ్చించి కొనుగోలు చేశామని,ఎకరాకి రూ.60వేలు పెట్టుబడులు పెట్టి అప్పుల పాలయ్యవ న్నారు. పెట్టిన పెట్టుబడులకు రాని దిగుబ డులు అప్పులు కట్టేది ఎట్టా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు చేస్తున్న ఆందోళన గమనించిన పెద్ద రెడ్డి మోహం చాటేయడంతో, చిన్న రెడ్డితో వాక్వాదం చోటు చేసుకున్న సందర్భంలో ఈశ్వర్ రెడ్డి అను పరిపాలనాధికారి రైతులను, సంఘటనను కవర్ చేయడా నికి వచ్చిన విలేకరులపై వీడియో తీయించి భయాందోళన గురి చేశారు.అమ్మిందే నకిలీ విత్తనాలు రైతు కుటుంబ సమేతంగా శ్రామికంగా చెమటూర్చి కష్టపడిన పెట్టిన పెట్టుబడులకు రాలేదని గోడు వినిపించుకుంటే కూడా రైతు తప్పేనా.. ఎట్టకేలకు పెత్తందా రులు, పెట్టుబడిదా రులు చెప్పిందే వేదమా ఈ దౌర్జన్యం ఎన్ని రోజులు... రైతులు తిరగబడే రోజులు కూడా దగ్గర పడ్డాయని అది అధికారులు..సీడ్ కంపెనీ యాజమానులు దృష్టిలో ఉంచుకోవాలని ఆందోళనకు వచ్చిన రైతు లు హెచ్చరిం చారు. ఏసీలు, ఫ్యాన్ల కింద కూర్చుని లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారంటే అది రైతుల భాగ్యమే అన్న విషయాన్ని గమనించాల న్నారు. మీకు తెలిసిన చోట మాపై కంప్లైంట్ చేసుకోండి, మీకు తోచింది మీరు ఏమైనా చేసుకోండని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి, చివరకు సాగు చేసిన ఆదిత్య, కేసరి పత్తి పొలాలను పరిశీలిం చేందుకు శాస్త్రవేత్తలువస్తారని, విధివిధానాలు వారే తెలుస్తారని అప్పటిదాకా వేచి ఉండాల్సిందే అంటూ సమాధానమిచ్చారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - కౌతాళం : మండల కేంద్రమైన కౌతాళంలోని వైయస్సార్ నగర్ లో కేటాయించిన కమిటీ స్థలం కబ్జాకు గురిందని జనసేన మండల నాయకుడు రామాంజనేయులు సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం కౌతాళంకు వచ్చిన సబ్ కలెక్టరుకు పూర్తి వివరాలు వివరించారు.2004వ సంవత్సరంలో సర్వే నంబనంబర్249/బిఏ3 లో248 లబ్ధిదారులకు స్థలాలు కేటాయించడం జరిగింది అన్నారు.భాగంగా కమ్యూనిటీ స్థలం కోసం 40 సెంట్లు స్థలాన్ని కేటాయించగా కొంతమంది కబ్జాదారులు పట్టాలను సృష్టించుకుని దర్జాగా కబ్జా చేసుకోవడం జరిగిందన్నారు.కాలనీవాసుల కోసం పాఠశాలలు నిర్మించాలన్న, అంగన్వాడి నిర్మాణం చేపట్టాలన్న స్థలం కొరత ఏర్పడుతుందన్నారు. విచారించి కబ్జాదారుల కోరల నుంచి స్థలాన్ని కాపాడి రాబోయే కాలంలో స్థలం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శన

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : క్రెడో స్కూల్‌లో ఆంధ్ర ప్రదేశ్ సాంకేతిక మండలి, జిల్లావిధ్యాశాఖ అధికారి వెంకట రంగా రెడ్డి పర్యావేక్షణలో జిల్లా సైన్సు అధికారి కె.రంగమ్మ నిర్వహించారు.ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం పర్యావరణ అవగాహన ఈ పోటీలలో కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 284 ప్రాజెక్ట్ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గం నుండి సాయంకాలం 5గం వరకు జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యా ర్థులు సైన్సు ప్రాజెక్టులను స్థానిక సమస్యలను గుర్తించి అవగాహన చేసుకొని, పరిష్కార మార్గాలు అన్వేషించి పరిశీలించిన అంశాలను ప్రాజెక్ట్ రూపంలో ప్రదర్శించాలన్నారు పాఠశాల ఈ కార్యక్రమంలో క్రెడో ద పాఠశాల అధినేత కార్తిక్ కుమార్, క్రెడో ప్రిన్స్ పాల్ శ్రావ్య లక్ష్మి, రాష్ట్ర కో ఆర్డినాటర్ కుమార్ బాబు, సుబ్బారెడ్డి గారు, నాగమణిని సజాత మరియు అకడ మిక్ కోఆర్డినేటర్ హకీమ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్స్ సమస్యలపై 5న కలెక్టరేట్ ముట్టడి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రభుత్వ సంక్షేమ హాస్టల సమస్యలపై

డిసెంబర్ 5న కలెక్టరేట్ ముట్టడికి కార్యక్రమం చేపట్టినట్లు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న తెలిపారు. మంగళవారం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేయక పోవడంతో హాస్టల్ భవనాలు వర్షాలకు లీకేజీలు ఉండటంతో వర్షానికి తడుస్తూ విద్యార్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అన్నారు. ముఖ్య మంత్రి అందమైన భవనాల మాటేమో గానీ ముందు ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టండి, వేసుకునేందుకు బట్టలు, కప్పుకోవడానికి దుప్పట్లు ఇవ్వండని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సి సంక్షేమా హాస్టళ్లకు పెద్ద పీట వేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగేవి అన్నారు.నేడు వైకాపా ప్రభుత్వంలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచక, కాస్మెటిక్ చార్జీలు అందజేయక అనేక రకాలుగా విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తూ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.సంక్షేమ హాస్టళ్లలో పేద విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలపైన డిసెంబర్ 5 తేదీన ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమన్ని జయప్రదం జయప్రదం చేయాలని ఆయన విద్యార్థులకు పిలిపించారు.కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మల్లపు శాంతరాజు,నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బొగ్గుల రాజశేఖర్,నంద్యాలపార్లమెంట్ అధికార ప్రతినిధి జాలీల్ బాషా, కర్నూలు పార్లమెంట్ అధికార ప్రతినిధి దరూరు రామ్ ప్రకాష్ పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో ఏపీ బాల,బాలికల జట్ల విజయదుందుభి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జాతీయ సాఫ్ట్ బాల్‌పోటీల్లో ఏపీ

బాలబాలికల జట్లు విజయదుందుబీ మోగించాలయి. ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు 35వ సబ్ జూనియర్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో కర్నూలులోని మాంటిసోరి 'ఏ'క్యాంప్, డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలలో జరగగా 22 రాష్ట్రాల నుండి దాదాపు 900 మంది క్రీడాకారులు హాజరై తలపడ్డారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏపీ బాలబాలికల జట్లు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. మంగళవారం టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టరు పి. కోటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డి, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎల్.ఆర్.మౌర్య హాజరయ్యారు.కలెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు వ్యక్తి మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పడతాయని క్రీడా కారుడు నాయకత్వ లక్షణాలతో పాటు మానసిక ఒడిదుడుకులను తట్టుకునే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటాడని,గెలుపోట ములను సమానంగా స్వీకరిస్తాడన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం పాఠశాల స్థాయి నుండి యువత వరకు వినూత్న కార్యక్రమాలతో విభిన్న టోర్నమెంట్‌లు ఏర్పాటు చేసి వారిలోని దాగివున్న నైపుణ్యాన్ని గ్రామ స్థాయి నుండి గుర్తించి మంచి క్రీడాకారులుగా ఎదిగే దానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. ఇటీవల జరిగిన జాతీయ క్రీడల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పతకాలు తీసుకొచ్చిన ప్రతి ఒక్క క్రీడాకారునికి రూ.3 లక్షల నగదు బహుమతి ప్రకటించడం హర్షణీ యమన్నారు. అనంతరం సబ్ జూనియర్ సాఫ్టుబాల్ పోటీల్లో గెలుపొందిన బాల, బాలికల జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఎస్.వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు కూడా సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నదని, నూతన విద్యా విధానం ద్వారా చిన్న వయసులోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొని చక్కటి నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఎల్ ఆర్ మౌర్య మాట్లాడుతూ ఏపీకి జాతీయస్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని ఏ టోర్నమెంట్ తీసుకున్నా చక్కటి సమన్వయంతో నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం, ఆర్డిటి సంస్థ సహాయ సహకారాలతో ఈ సాఫ్ట్ బాల్ క్రీడ ను ఏపీలోని ప్రతి జిల్లాలోనూ అభివృద్ధి చెందేలా చేస్తామన్నారు. సాఫ్టుబాల్ ఇండియా ట్రెజరర్ శ్రీకాంత్ తోరాట్, జాయింట్ సెక్రటరీలు సి.వెంకటేశులు, శోభన్‌బాబు, టోర్నమెంట్ ఆర్గనైజర్ జాకీర్ హుస్సేన్, కర్నూలు సాఫ్టు బాల్ అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, చంద్రశేఖర్, మాంటిస్సోరి స్కూల్స్ అధినేతరాజశేఖర్,వ్యాయామ ఉపాధ్యాయులు కుబేర్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - మంత్రాలయం : జర్నలిస్టుల అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు

కృషి చేయాలని ఏపియుడబ్ల్యు జే జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, ఉపాధ్యక్షులు చాంద్ బాషా లు సూచించారు. మంగళ వారం స్థానిక ఎంపీడిఒ భవనంలో ఏపియుడబ్ల్యుజే మంత్రాలయం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల గౌరవ అధ్యక్షులు గా రానోజీ రావు, అధ్యక్షులుగా మాధవరం భీమరాయుడు, ఉపాధ్యక్షులుగా ఎనుమల ఈరన్న, కంతం నర్సింహులు, బూదూరు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సూగురు శ్రీ ధర్, సహయ కార్యదర్శులుగా మాధవరం మహబూబ్ బాషా, వడ్డే వెంకట రాజు, కల్లుదేవకుంట శివ రాముడు, కోశాధికారి గా మహ్మద్ రఫీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామస్వామి, కార్యవర్గ సభ్యులుగా ఎర్రకోట పరశురామ్, మాధవరం జయరాజు, సూర్య నారాయణ చార్యులు, ఉశేని, సాగర్, సాబువలి, రాఘవేంద్ర గౌడ్,గోవిందు, ధనంజయ, దివాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల కు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే యూనియన్ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులను పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

అనర్హులను గుర్తించి తొలగించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకున్న అనర్హులను గుర్తించి తక్షణమే తొలగించా లని ఎస్టీ యూ జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు డిప్యూటీ తహశీల్దార్ రమణ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జాబి తాలో అర్హతలేని వారి పేర్లను చేర్చడం జరిగిందనివిచారణ జరిపి తొలగించాలని డిమాండ్ చేశారు.ఎస్‌టీయు నాయకులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు,శాస్త్రి,విశ్వనాథ్, జ్యోతిమూర్తి, లక్ష్మీపతి, రామంజులు రెడ్డి, అల్తాఫ్ అహమ్మద్,మురళి కృష్ణ,తిమ్మప్ప,నాగేశ్వరరావు, ఉరుకుందు, రంగవలి పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అర్హతలేని వారిని పరిశీలించి జాబితా నుంచి తొలగించాలని ఎస్టియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆయా శాఖల నాయకులు శ్రీనివాసులు,సునీల్, లోక్యా నాయక్, నరసింహు లు, వీరచంద్ర యాదవ్,సుంకన్న, రామంజిలు మంగళవారం తహశీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. సభ్యులుగోపాల్,మహాదేవప్ప,నరసయ్య,మల్లయ్య,రామ్మోహన్ రెడ్డి,పవన్, మనోహర్ పలువురు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి 5లక్షలు కేటాయించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ప్యాలెస్ ను కట్టుకోవడానికి వంద కోట్లల రూపాయలు ఖర్చు చేస్తే, పేదోడు గూడును రాష్ట్ర ప్రభుత్వం కట్టించడానికి కనీసం ఐదు లక్షల రూపాయల కేటాయించరా అంటూ ఎమ్మిగనూరు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో జగనన్న స్మార్ట్ కాలనీలో పునాదులకే పరిమితమైన ఇళ్లను సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలన చేసి జగన్ నిర్మిస్తున్న పేదోడు గూడుకు 1,80,000 కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గమని,తక్షణమే జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్నగౌడ్,సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న తెలిపారు. వారు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంతో ప్రతి పేదవాడికి స్థలం ఇచ్చి 1,80,000ఇల్లు కట్టిస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఏ పద్ధతిలో కట్టిస్తావని, 1,80,000రూపాయలు పునాదులు కూడా కావని,అలాంటిది 1 సెంటు స్థలంలో ఇల్లును కట్టిస్తాం అని చెప్పడం చూస్తుంటే పేదవాళ్లను మోసం చేయడం తప్ప మరొకటి కాదని సందర్భంగా వారు తెలిపారు. జగనన్న స్మార్ట్ కాలనీలో ఇప్పటివరకు ఇండ్లు పునాదులకే పరిమితం అయ్యాయని, కనీసం స్మార్ట్ కాలనీలో రోడ్డు,డ్రైనేజీలు, వాటర్ కనెక్షన్ వంటి ఏర్పాటు చేయలేదని, అలాంటప్పుడు జగనన్న స్మార్ట్ కాలనీ ఏ విధంగా అంటారని,

కేవలం ఇది బూటకపు ప్రచారం తప్ప మరొకటి కాదని, కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి పేదోడు గూడు కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి ఇళ్లను నిర్మించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేటాయించాలనీ మున్సిపల్ కార్యాలయం ముందు డిసెంబర్ 5న ధర్నా కార్యక్రమానికి లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న కోరారు. పట్టణంలో టిడ్కో గృహాలు పూర్తయినప్పటికీ ఎందుకు లబ్ధిదారులకు ఇవ్వలేకపోతున్నారని, వాటిని కూడా తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలరాజు, సమీవుల్లా, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు సత్తన్న, జబ్బార్,వీరేష్,రామాంజనేయులు,నరసింహులు,నారాయణ, మల్లికార్జున గౌడ్,మునుస్వామి, ఎల్లప్ప,రమేష్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.